

దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6 నుంచి పదవతరగతి వరకు ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేసామని, ఆరవతరగతిలో 100 సీట్లను 7, 8, 9, 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు.



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

రంగుల హరివిల్లు

- జగిత్యాలలో ఘనంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు
- జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 172 మంది మహిళలు
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్



మొదటి బహుమతి అందుకుంటున్న దుర్గ భవానీ



రెండో బహుమతి అందుకుంటున్న తుమ్మనాపెల్లి అనీల



మూడో బహుమతి అందుకుంటున్న నీలం అనూష



జగిత్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ హై స్కూల్ వేదికగా ఆదివారం 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సేల్ వారి సెల్సి యా ట్రెండీ వుమెన్స్, క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, స్థానిక పార్ట్‌నర్ జ్యోతి హైస్కూల్, మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సహకారాలతో ఘనంగా జరిగాయి. జిల్లా న లుమూలల నుంచి 172 మంది మహిళలు, విద్యార్థినులు హాజరై అవనికి రంగులు అద్దారు. పట్టణంలోని సూర్య గ్లోబల్ హై స్కూల్ ఆవరణలో జరి గిన పోటీల్లో మహిళలు పోటీ పడి ముగ్గులు వేశారు. విజేతలకు ప్రభుత్వవిప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్స న్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, జ్యోతి, సూర్య, మానస ఎక్స్‌లెన్స్ పాఠ శాలల డైరెక్టర్లు బోయినిపల్లి శ్రీధర్‌రావు, హరిచ రణ్‌రావు, అజితరావు, మానస ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపాల్ బోయినిపల్లి రజితరావులతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి కింద జోడు దుర్గభవానీ రూ.6వేలు, రెండవ బహుమతి కింద తుమ్మనపల్లి అనీలకు రూ.4వేలు, మూడవ బహుమతికింద నీలం అనూష రూ.3 వేలను అందజేశారు. జగిత్యాలకు చెందిన చాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్, ప్రముఖ వ్యాపార సంస్థ ఆనంద్ షాపింగ్ మాల్, ఎల్‌వీఆర్ షోరూం 172మందికి కన్సోలేషన్ బహు మతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా పాఠశాల డైరెక్టర్ రజితారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ముక్క వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. రిపోర్టర్లు మురళీ, రాములు, రాజన్న, స్వామి గౌడ్, శాంతపురావు, వేణుగోపాల్, రిపోర్టర్ పురుషోత్తం, బి.మల్లేశం, ప్రదీప్, గంగాధర్, సంతోష్, సుధన్, గణేష్, రమేశ్, శ్రీమాన్, ఏబీ ఎన్ కెమెరామెన్లు శ్రీనివాస్, ఏడీవీటీ ఇన్‌చార్జిలు రాజు, సర్క్యులేషన్ ఇన్‌చార్జి ప్రశాంత్, నాయకులు గంప శ్రీనివాస్, గుంటుక మహేశ్ పాల్గొని కన్సొ లేషన్ బహుమతులను అందజేశారు.

మిగతా 8లో, చిత్రాలు 7లో..

ముగ్గులు మహిళల ఆలోచనా విధానానికి అద్దం పడతాయి

ఇళ్ల ముందు వేసుకునే ముగ్గులు ఆయా ఇంటి మహిళల ఆలోచనా విధానానికి అద్దం పడతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో సూర్యగ్లోబల్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఒకప్పుడు గ్రామాల్లో ఏ ఇంటి ముందు చూసినా రంగురంగుల ముగ్గులు కనిపించే వని, ఇప్పుడు అంతగా కనిపించడం లేదన్నారు.

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు





సమావేశంలో మాట్లాడుతున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కరాటేలో బంగారు పతకాలు

- రాష్ట్ర స్థాయిలో తాటిపల్లి గురుకుల విద్యార్థుల ప్రతిభ

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే కుంగ్-ఫూలో ప్రతిభ చాటారు. 5వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్‌స్టైల్ కరాటే కుంగ్-ఫూ చాంపియన్‌షిప్-2025 పోటీలలో గురుకులంకు చెందిన కమలిని, అశ్విత, సిరిచందన బంగారు, గీతిక, హన్సిక, రుత్విక శ్రీ, ప్రకృతి వెండి, ప్రణీత, సింధూజ, శ్రీనిధి, వైష్ణవి రజత పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులు

పారిశుధ్యం అస్తవ్యస్తం

- నిండిపోయిన మురికి కాలువలు
- కంపు కొడుతున్న కాలనీలు

భీమారం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి కాలనీలు కంపు కొడుతున్నాయి. మురికి కాలువలు పూడుకుపోవడంతో రోడ్లపైకి నీరు చేరి దుర్వాసనతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మండల కేంద్రంలోని పోచమ్మవాడలో మురికి కాలువను తూతూ మంత్రంగా చెత్తను తీసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో దోమలు విపరీతంగా పెరిగి విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మూడు నెలలకు ముందు 50కి పైగా డెంగ్యూ కేసులు నమోదై ప్రజలు ఆస్పత్రుల పాలయ్యారు. చెత్తాచెదారం నిండి ఉండటంతో మళ్లీ ఎలాంటి విష జ్వరాలు విజృంభిస్తాయోనని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

ఘనంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి, పక్కన ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, అభిమానులు

జగిత్యాల అర్బన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పార్టీలకతీతంగా ఆదివారం ఉదయం నుంచి జగిత్యాలలోని జీవన్‌రెడ్డి స్వగృహం ఇందిరా భవన్‌లో వేలాది మంది ప్రజలు జీవన్‌రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి జీవన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకులు కట్ చేశారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం, జగిత్యాల మున్సిపాలిటీ చైర్మన్ అడువాల జ్యోతితో పాటు వేలాది మంది అభిమానులు జీవన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీవన్‌రెడ్డి జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఆయన అభిమానులు ఆలయాలలో పూజలు నిర్వహించారు. జీవన్‌రెడ్డి 74వ జన్మదినాన్ని పురస్కరించు కుని పలువురు అభిమానులు 74 కిలోల కేకు కట్ చేసి పంపిణీ చేశారు. పలువురు అభిమానులు రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందయ్య, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, తోపారపు రజనీకాంత్, మం డలాల నాయకులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: బీర్‌పూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జడ్పీటీసీ శంకర్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : దుబ్బరాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు రాంచందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని అంగడిబజార్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గోపి మాధవి, పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, రజిత, లావణ్య, వర్షిణి, శనజ, విశాలి, లత, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెగడపల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల, ధరూర్, చల్‌గల్ గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పొరండ్ల రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. రూరల్ మండలశాఖ అధ్యక్షుడు రాజేందర్, సీనియర్ నాయకులు ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, మాజీ సర్పంచ్ సంధ్యారాణిశ్రీనివాస్, పాల్గొన్నారు.



జీవన్‌రెడ్డికి గజ మాల వేస్తున్న అభిమానులు

మల్లాపూర్ : మల్లాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, రమేష్, పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని వేంపేట గ్రామంలో ప్రజలకు స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిటౌన్ : పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి, మెట్‌పల్లి పట్టణ, మండల అధ్యక్షులు లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

- మరొకరి తీవ్ర గాయాలు


సంపత్ (ఫైల్)

జమ్మికుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఉదయం మోపెడ్‌ను ఓ కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్‌కు చెందిన గుడికందుల సంపత్ (55) తన మోపెడ్‌పై పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడు రాజయ్యను తీసుకుని పనికి వెళ్తున్నాడు. ఇదే సమ యంలో జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు తనకారులో హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు వస్తోంది. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ సమీపంలోకి రాగానే అవతలి వైపు నుంచి వస్తున్న సంపత్ తన వాహనాన్ని ఒక్కసారిగా యూటర్న్ చేశాడు. ప్రమాదవశాత్తు కారు మోపెడ్‌ను ఢీకొట్టింది. కిందపడిన రాజయ్య కాలు విరిగింది. సంపత్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎమ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంపత్ మృతి చెందాడు. రాజయ్య చికిత్స పొందుతున్నాడు. సంపత్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


మాశెట్టి అశోక్(ఫైల్)

తిమ్మాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామ సమీపంలో పదిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాశెట్టి అశోక్(65) అనే వ్యక్తి ఆదివారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన పోలవేణి గట్టుబాబు, అతడి భార్య మంగ(50), సోదరి మాశెట్టి అహల్య, బావ అశోక్‌తో కలిసి డిసెంబరు 26న వేములవాడలో ఓ శుభాకార్యానికి హాజరయ్యారు. తిరిగి కారులో ఇంటికి వస్తున్న క్రమంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద రోడ్డుపై నిలిపి వున్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంగ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.

గట్టుబాబు, మాశెట్టి అశోక్, అహల్య తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో గట్టుబాబు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గత నెల 28వ తేదీన గట్టుబాబు మృతి చెందాడు. గాయపడిన మాశెట్టి అశోక్, అహల్య కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మాశెట్టి అశోక్(65) చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అశోక్ భార్య అహల్య ఆస్పత్రిలోనే చికిత్స పొందుతుంది. పది రోజుల వ్యవధిలో బావ, బావమరుదుల కుటుంబాల్లో ముగ్గురు మృతిచెందడంతో బంధువుల్లో విషాదం నెలకొంది.

పతంగులతో జర పైలం..

- సంక్రాంతి సీజన్‌లో పిల్లలు, యువకుల సందడి
- గాలిపటం ఎగరవేసేందుకు చైనా మాంజా విరివిగా ఉపయోగం
- మాంజా... మనుషులు, పక్షులకు ప్రమాదకరం




కరీంనగర్ క్రైం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వచ్చిందంటే పతంగులు ఎగురవేసేందుకు పిల్లల, యువకులు ఉత్సాహం చూపుతుంటారు. సంక్రాంతి సెలువుల్లో పిల్లల ప్రతీ ఇంట పతంగులు ఎగురవేస్తూ సంబురాలు చేసకుంటుంటారు. కొన్ని సందర్భాల్లో యువకులు, పిల్లలు పతంగుల ఎగురవేతలో పోటీలు కూడా పెట్టుకుంటారు. సంక్రాంతి సమయంలో ఆకాశం రంగురంగుల గాలిపటాలతో కళకళలాడుతుంటుంది. ఈ పతంగు లతో జర పైలంగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణ పతంగుల దారంతో ప్రమాదం ఏమీ లేనప్పటికీ చైనా మాంజాలు మనుషులకు, పక్షులకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా చైనా మాంజాను వాడకపోవటం మంచిదని అటవీశాఖ, పోలీసుశాఖల అధికారులు, పక్షి ప్రేమికులు అంటు న్నారు. పతంగి ఎగురవేసేందుకు వినియో గిస్తున్న నిషేధిత చైనా మాంజా గాలిలో ఉన్నప్పుడు, చెట్లకు చిక్కుకున్న సమయంలో దారిన వెళ్లే ద్విచక్రవాహనదారుల మెడకు చుట్టుకోవడం, పక్షుల రెక్కలకు చుట్టుకోవడంతో మెడ, రెక్కలు తెగి తీవ్రరక్తస్రావంతో మరణాలు సంభవిస్తాయి. ఇటీవల భద్రాచలం, జనగాం ప్రాంతాల్లో రెండు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయి. కొంతమంది మరీ పోటీలు పెట్టుకుని గాలిపటాలు గాల్లో ఎక్కువ ఎత్తులో ఎగురవేసేందుకు చైనా మాంజా దారం ఉపయోగిస్తారు. మాంజాకు గాజు పొడి లేదా ప్లాస్టిక్ అద్ది ధృడంగా తయారు చేస్తున్నారు.

మాంజాపై నిషేధం ఉన్నా..

మాంజా కారణంగా పెద్దసంఖ్యలో పక్షులు, మనుషులు తీవ్రగాయాల పాలవటం, కొన్ని సందర్భాల్లో మరణాలు సంభవిస్తుండటం కారణంగా రాష్ట్రంలో చైనా మంజా, గాజు పొడి అద్దిన మాంజాల అమ్మకంపై నిషేధం విధించారు. అయినప్పటికీ మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. చైనా మాంజాపై అవగాహనలేని పిల్లలు దానిని కొనుగోలు చేస్తూ పతంగులు ఎగురవేసేందుకు ఉపయోగిస్తున్నారు. గతంలో చైనా మాంజాను ఇతర రాష్ట్రాల నుంచి రహస్యంగా తీసుకువచ్చి స్థానికంగా విక్రయించేవారని, ప్రస్తుతం స్థానికంగానే తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చైనా మాంజాను నైలాన్, సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి పూసి తయారు చేస్తుంటారు. ఇది సాధారణ దారం కంటే ధృఢంగా, పదునుగా ఉంటుంది. పతంగులు ఎగురవేసిన తర్వాత మాంజాను అలానే వదిలేస్తుండడంతోపాటు కొన్ని సందర్భాల్లో తెగిన గాలిపటం మాంజా ఎక్కడో దూరంగా పడిపోతుంది. మాంజాను తిరిగి సేకరించకుండా అలానే వదిలేస్తుంటారు. పతంగి తెగిన తర్వాత మాంజాతో గాలిలో తేలుతూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చెట్లు, ఎత్తైన భవనాలకు, టవర్లకు చిక్కుకుంటుంది. ద్విచక్ర వాహనంపై వెళ్లే వారికి గొంతుకు చుట్టుకుంటోంది. చెట్లపై చిక్కిన మాంజా పక్షులకు చుట్టుకుని తీవ్రగాయాలై మరణిస్తున్నాయి. దీంతో మాంజాను ఉపయోగించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పక్షుల ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. మాంజాలు ఉపయోగించవద్దని పోలీసులు, అటవీశాఖ అధికారులు వ్యాపారుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

మాంజాను విక్రయిస్తే చర్యలు...

- షౌకత్ హుస్సేన్, కరీంనగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

గాలిపటాల ఎగరవేతకు గాజు, ప్లాస్టిక్ పూతతో కూడిన మాంజాను విక్రయిస్తే వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో చైనా మంజా నిషేధం. విక్రయాలు చేపడితే ఫారెస్ట్ యాక్టు ప్రకారం ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుంది. గాజు పొడి, ప్లాస్టిక్‌తో తయారు చేసిన మాంజాతో మనుషులతోపాటు పక్షులకు కూడా ప్రమాదకరం. కరీంగనర్‌లో మాంజా విక్రయాలు జరపకుండా తనిఖీలు నిర్వహిస్తూ వ్యాపారులను హెచ్చరిస్తున్నాం. చైనా మాంజాను ప్రజలు ఉపయోగిస్తూ సంక్రాంతి పండుగ వేళ ఇబ్బందులపాలు కావద్దు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిస్తే వెంటనే సమాచారం అందించాలి.

కిలో గంజాయి పట్టివేత

- నలుగురి అరెస్టు

పెగడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పెగడపల్లి మండలంలోని నార్సింహునిపేట శివారులో ఆదివారం నలుగురు వ్యక్తుల నుంచి కిలో గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికిరణ్ తెలిపారు. నార్సింహునిపేట గ్రామశివారులో నలుగురు వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి ఉన్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు పెగడపల్లి ఎస్‌ఐ రవికిరణ్ స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవి కిరణ్ తెలిపారు.

మల్యాలలో గుడిసెలు దహనం

ఇల్లందకుంట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన గీత కార్మికులు తాటి వనంలో వేసుకున్న గుడెసెలను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. శనివారం సాయంత్రం కార్మికులు తాటివనం నుంచి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం వచ్చేసరికి గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

కొడిమ్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి తన విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి కొడిమ్యాల బస్టాండ్ సమీపంలో పది గంటల ప్రాంతంలో ఎస్సై, పోలీసులు వాహన తనిఖీలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాజేందర్ తన వాహ నాన్ని వేగంగా నడుపుతూ కిందపడిపోయాడు. అతడిని పరీక్షించగా పోలీసుల మీదికి దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూమి కోసం పొలంలో కూర్చుని రైతు నిరసన


పొలంలో కూర్చుని నిరసన తెలుపుతున్న రైతు గట్టయ్య

హుజూరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట గ్రామంలో తనకు చెందాల్సిన రెండున్నర గుంటల భూమి వెంటనే ఇవ్వాలని ఆదివారం బరిగే గట్టయ్య అనే రైతు పొలంలో కూర్చొని నిరసన తెలిపాడు. గట్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మక్కపేటకు చెందిన గట్టయ్య తండ్రి 20ఏళ్ల క్రితం ఓ వ్యక్తి నుంచి 20 గుంటల భూమి కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి భూమి సాగు చేసుకుంటున్నారు. కాగా భూమి తక్కువగా ఉందనే అనుమానంతో గట్టయ్య హుజూరాబాద్ తహసీల్దార్‌కు భూమి కొలత కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు సర్వేయర్‌తో కొలతలు చేపట్టారు. రెండున్నర గుంటల భూమి పక్కనే ఉన్న రైతు సమ్మిరెడ్డి పొలంలో ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఆ సమయంలో పంట వేసి ఉంది. పంట కోత పూర్తయ్యాక ఆ భూమిని వదిలేస్తానని చెప్పిన సమ్మిరెడ్డి ఏడాది దాటినా పట్టించుకోక పోవడంతో గట్టయ్య ఆదివారం నిరసన చేపట్టాడు. రెండున్నర గుంటల భూమి ఇచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తానని గట్టయ్య తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

కొండగట్టుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల పాదయాత్ర

- అంజన్న ఆలయంలో డిమాండ్ల అమలుకు పూజలు


కొండగట్టుకు పాదయాత్రగా వస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మల్యాల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరవై అయిదు రోజులుగా డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నాలో భాగంగా ఉమ్మడి కరీనంనగర్ జిల్లాకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు మహాపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించేలా చూడాలని స్వామి వారికి పూజలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని స్వామి అంజన్నకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపెల్లి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు మహాపాద యాత్రలో పాల్గొన్నారు

మతాంతర వివాహ చిచ్చు

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని పద్మశాలివాడకు చెందిన ఓ ఇంట్లో మతాంతర వివాహం చిచ్చు రేపింది. కూతురు మతాంతర వివాహం చేసుకోగా ఓ తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ కలీం (45) కుమార్తె ఈ నెల 2న మతాంతర వివాహం చేసుకుంది. దీంతో తండ్రి కలీం మనస్తాపానికి గురయ్యాడు. శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందాడు. కలీం భార్య సహేదా సుల్తానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

అంత్యక్రియలకు వెళ్లి వస్తూ మహిళ మృతి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అంత్యక్రియలకు వెళ్లి వస్తూ ఓ మహిళ రోడ్డు ప్రమాదానికి గురికాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెంది న గాజుల ఓదమ్మ(68) అనే మహిళ శనివారం జూపాక గ్రామంలో అంత్యక్రియ లకు హాజరైంది. తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాంపూర్ గ్రామంలోని జూపాక క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ క్రమంలోనే శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన కాజా కలీంఉల్లా కారు అతివేగంగా వచ్చి ఓదమ్మను ఢీకొట్టింది. ఆమెకు తీవ్రగాయాలు కావడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ రాత్రి మృతి చెందింది. ఓదెమ్మ కుమారుడు సర్వేశ్వర్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో ఆదివారం పోలీస్‌లు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులు రంజిత్, రజనీకాంత్, రాజు, శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

తెలంగాణ సంస్కృతి గొప్పది

- తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి నిత్యానందరావు


మిడ్ మానేరు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి గొప్పదని తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వెల్దండి నిత్యానంద రావు అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం శరత్ సాహితీ కళా స్రవంతి రజతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒక సాహిత్య సంస్థ రజతోత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ పక్షాన ఆరు పుస్తకావిష్కరణలు జరిగాయి. మూడు సాహిత్య పురస్కారాలు అందజేశారు. సబ్బని సమీక్షలు-విమర్శలు పుస్తకాన్ని కల్‌బుర్గి కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బట్టు సత్యనారాయణ పుస్తకాన్ని ఆవిష్కరించగా సబ్బని రాసిన అవ్వ ది మదర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సబ్బని ఛార్‌ధామ్ యాత్ర పుస్తకాన్ని జాతీయ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. సబ్బని మౌన సముద్రం పుస్తకాన్ని సమాజ సేవకుడు కొండూరు జగన్మోహనరావు ఆవిష్కరించగా అవ్వ పుస్తక ఫ్రెంచ్ అనువాద పుస్తకాన్ని అరసం జిల్లా అధ్యక్షుడు గులాబీల మల్లారెడ్డి, అవ్వ పుస్తక జపనీస్ భాషానువాద పుస్తకాన్ని డాక్టర్ మచ్చ హరిదాసు ఆవిష్కరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు పుస్తకాన్ని ఆచార్య వెల్దండి నిత్యానందరావు ఆవిష్కరించారు. కాగా బెంగాలీ రచయిత్రి కాబేరి ఛటోపాధ్యాయకు సబ్బని నాగమ్మ-మల్లేశం స్మారక సాహిత్య పురస్కారాన్ని, ఆచార్య వెల్దండి నిత్యానందరావుకు సంకేపల్లి కాంతయ్య-కమలమ్మ స్మారక సాహిత్య పురస్కారాన్ని, సంస్థ పక్షాన డాక్టర్ పి రమేశ్ నారాయణకు అనువాద పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ సబ్బని రాసిన సమీక్షలు-విమర్శలు గ్రంథాన్ని కొండూరు జగన్మోహన్‌రావుకు, నాగేంద్రశర్మ రాసిన మిడ్ మానేరు కవిత్వాన్ని జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర దంపతులకు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, తండ హరీశ్‌గౌడ్, మానస ఆర్ట్ థియేటర్ కార్యదర్శి రఘుశ్రీ, పీఎస్ రవీంద్ర, మాడిశెట్టిగోపాల్, కేఎస్ అనంతచార్య, హిందీ రచయితలు సుష్మా త్రిపాఠి, శేఖర్ త్రిపాఠి, డాక్టర్ బొద్దుల లక్ష్మయ్య, డాక్టర్ ఇ భద్రయ్య, రవి, దేవానదం, వైరాగ్యం ప్రభాకర్, నవనీతరావు, రామేశం, సురేందర్ రెడ్డి, అనిల్, లక్ష్మీపతి, రామరాజు పాల్గొన్నారు.

నడక పోటీలో కాలనీ మహిళ ప్రతిభ


కంటెవాడ రాధ

వైటింక్లయిన్‌కాలనీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కాలనీకి చెందిన కంటెవాడ రాధ తృతీయ స్థానంలో నిలిచి సత్తాచాటింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల విభాగంలో జరిగిన నడక పోటీల్లో కండెవాడ రాధ(48) తృతీయ స్థానంలో నిలిచింది. ఐదేళ్లుగా మాస్టర్స్ అథ్లెటిక్‌గా రాణిస్తున్న రాధ జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన రాధకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు పురుషో త్తం, మహేందర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఘనంగా కొరాయి ఉత్సవం

- వనమహోత్సవంలో పాల్గొన్న భక్తులు


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా కొరాయి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామశివారులోని వ్యవసాయ క్షేత్రంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకం నిర్వహించి వేడుకలను జరిపారు. ఉ త్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం జరిపారు. అనంతరం భక్తులకు కొత్త సురేష్-స్వరూప దంపతులు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఈవో విక్రం ఆలయ ప్రధాన అర్చకుడు బీర్నంది నరిసింహాచారి వామన్, దేవాలయ సిబ్బంది నర్సయ్య, వెంటా పూర్ మాజీ సర్పంచ్ తోట లింగారెడ్డి, వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ కటుకం రాజేశం, ఆండాల్ గోష్టి బృందం సభ్యులు పాల్గొన్నారు.

కండక్టర్‌తో ప్రయాణికుడి దురుసు ప్రవర్తన

సుల్తానాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు కండక్టర్, తోటి ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించాడు. హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వెళుతున్న లగ్జరీ బస్సులో ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో కరీంనగర్‌లో ఇద్దరు ప్రయాణికులు ఎక్కి, గోదావరిఖని టికెట్టు కోసం ఐదు వందల రూపాయల నోటు ఇచ్చారు. నోటు చిరిగిపోవడంతో చెల్లుబాటు కాదని వేరేనోటు ఇవ్వాలని కండక్టర్ సూచించారు. ఈ విషయమై మద్యం మత్తులో ఉన్న ఆ ప్రయాణికుడు, ఆయనతో ఉన్న మరో వ్యక్తి దురుసుగా ప్రవర్తించారని కండక్టర్ నర్సింగం, డ్రైవర్‌తోపాటు ప్రయాణికులు తెలిపారు. దీంతో బస్సును సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సదరు వ్యక్తులు పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించడంతో అదుపులోకి తీసుకున్నారు. దాదాపు గంటకు పైగా బస్సు పోలీస్‌స్టేషన్ వద్ద నిలిచిపోయింది. రాత్రి పదిగంటల తర్వాత బస్సు మంచిర్యాలకు పంపించారు.

రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన హైకోర్టు జడ్జి


రేకుర్తి కంటి ఆసుపత్రిని పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి వేణుగోపాల్

భగత్‌నగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రేకుర్తిలోని డాక్టర్ బాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలను రాష్ట్ర హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ ఆదివారం సందర్శించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి హైకోర్టు జడ్జి వేణుగోపాల్‌కు ఆసుపత్రిలోని పలు విభాగాలను చూపించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలను హైకోర్టు జడ్జి ఇవి వేణుగోపాల్ అందించారు. మలేసియాలో స్థిరపడిన మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణకు చెందిన సైదం తిరుపతి ఆసుపత్రి కోసం యాభై వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ప్రకాశ్ హోళ్ల, కోల అన్నారెడ్డి, ముక్క శరత్‌కృష్ణ, మ్యాడం శివకాంత్; బట్టు వినోద్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలను కలిపేవి క్రీడా మైదానాలే

ధర్మారం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కుల, మతాలతో సంబంధం లేకుండా అన్నివర్గాల ప్రజలను కలిపేది క్రీడా మైదానాలేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కమ్మరిఖాన్‌పేటలో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన అన్నారం జట్టుకు ప్రథమ బహుమతిగా 30 వేల రూపాయల నగదు సొంతంగా అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కమ్మరిఖాన్‌పేట జట్టుకు 15 వేల నగదుతో పాటు ఇరు జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ఆటలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఓడినవారు నిరుత్సాహ పడకుండా తిరిగి ప్రయత్నిస్తే ఏదోఒకరోజు గెలుపు వరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు ప్రదానం చేస్తున్న లక్ష్మణ్ కుమార్

లారీ-కారు ఢీ


రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లిన లారీ

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కరీంనగర్-జగిత్యాల మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం కారు, లారీ ఎదురెదురుగా ఢీకొట్టగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో అందులోని వ్యక్తులు క్షేమంగా బయట పడ్డారు. లారీ అదుపు తప్పి రహదారి పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. రహదారికి ఇరు వైపులా వాహనాలు నిలిచిపోగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



కరీంనగర్‌లో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత కొక్కొండ లహరి



జగిత్యాలలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దుర్గ భవానీ



సిరిసిల్లలో.. ప్రథమ బహుమతి పొందిన ముగ్గుతో విజేత దబ్బెడ మనుశ్రీ

అలరించిన రంగవల్లులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలకు రాష్ట్ర స్థాయి ప్రధాన స్పాన్సర్‌గా సంతూర్, కో స్పాన్సర్ గార్డెనింగ్ పార్టనర్‌గా క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్, ప్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సంస్థలు వ్యవహరించాయి. అన్ని జిల్లాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చుక్కల ముగ్గులు వేశారు. వివిధ రకాల అంశాలను తీసుకుని అద్భుతంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు.

◆ ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



కరీంనగర్‌లో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో దుర్గం రేణుక



జగిత్యాలలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో తుమ్మనపెల్లి అనీల



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు గంగాధర సీపీడీవో ఎం కస్తూరి, జిల్లా సంక్షేమ శాఖాధికారి కె సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి



కరీంనగర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సిరిసిల్లలో.. ద్వితీయ బహుమతి పొందిన ముగ్గుతో ఎలిగేటి రూపిక



కరీంనగర్ ముగ్గుల పోటీల స్పాన్సర్ ఎలగందుల వీరేశంకు జ్ఞాపికను అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, బ్యూరో చీఫ్ నగునూరి శేఖర్



కరీంనగర్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు, స్పాన్సర్ ఎలగందుల వీరేశం, ఆంధ్రజ్యోతి సిబ్బంది



కరీంనగర్‌లో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో సత్రం సరిత



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు



సిరిసిల్లలో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



జగిత్యాలలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో నీలం అనూష



జగిత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సిరిసిల్లలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సిరిసిల్లలో.. తృతీయ బహుమతి పొందిన ముగ్గుతో జి.కల్పన

ఇళ్ల స్థలాల వద్ద చదును పనులు

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మల్యాల మేజర్ గ్రామపంచాయితీ పరిధి లో ఇళ్లులేని నిరుపేదలకు దాదాపు 20 సంవత్సరాల క్రితం 104 మందికి తాటిపల్లి సమీపంలో ఇళ్ల స్థలాలు ఇవ్వగా తగిన సౌకర్యాలు లేకపోవడంతో లబ్దిదారులు ఇళ్లు నిర్మించుకోలేదు. దీంతో వాళ్లంతా అద్దె ఇళ్లలోనే ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మల్యాలకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆగంతపు వంశీధర్ తన సొంత ఖర్చులతో చదును పనులు చేపట్టాడు. లబ్దిదారులతో కలిసి ఆదివారం పనులు ప్రారంభించారు. నీటి వసతి లేక ఇళ్లు నిర్మించుకోవడం లేదని లబ్దిదారులు తెలుపడంతో రెండు బోరువెల్‌లు ఏర్పాటు చేయడానికి వంశీధర్ హామీ ఇచ్చారు. లబ్ది దారుల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేయనున్నట్లు తెలిపాడు.

యాదవ సంఘాన్ని బలోపేతం చేద్దాం

మల్లాపూర్, జనవరి, 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా యాదవల సంఘం బలోపేతం చేయడానికి సభ్యత్వం నమోదు సేకరిస్తున్నట్లు ఆడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ అన్నారు. ఆదివారం పలువురు నాయకులతో కలిసి మండలంలోని మొగి లిపేట గ్రామంలో యాదవులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పలు అంశాలను చర్చించి సభ్యుత్వాలను సేకరించి రశీదులు అందజేశారు. ఈ సమావేశంలో రెబ్బసు యాది రెడ్డియాదవ్, బుమ్మన్న యాదవ్, వేల్పుల చిన్న, బక్కన్నయాదవ్, తదితర సభ్యులు, పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో సిరిసిల్ల మెజిస్ట్రేట్

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్లా జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ గడ్డం మేఘన ఆదివారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులతో పాటు ఏఎస్సై చిలుక శ్రీనివాస్ ఉన్నారు మెజిస్ట్రేట్ వెంట ఉన్నారు.

రంగుల హరివిల్లు..


జగిత్యాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

(5వ పేజీ తరువాయి)

పట్టణ ప్రాంతాల్లో కాంక్రీట్ రోడ్లు రావడం వల్ల ఎవరూ ముగ్గులు వేయడం లేదన్నారు. తాను చిన్నతనంలో వేళ్లతో ముగ్గులు వేసిన సన్నివేశాలను చూశానని, సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంటి ఎదుట గొబ్బెమ్మలు కనిపించేవన్నారు. ఆంధ్రజ్యోతి పత్రికకు ఒక ప్రత్యేకత ఉందని, నిజాన్ని నిర్భయంగా రాసే ధైర్యం ఈ పత్రికకే ఉందన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ కనుమరుగవుతున్న తెలుగు మహిళల సాంప్రదాయాన్ని కాపాడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రంగురంగుల ముగ్గులు వేయడం, వారి ఆలోచనా విధానాన్ని ముగ్గు రూపంలో ఆవిష్కరించడం గొప్ప కల అన్నారు. జగిత్యాల జిల్లాలో ప్రథమ బహుమతి సాధించినవారు రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచి జగిత్యాలకు పేరు తీసుకు రావాలని కోరారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు సంస్కృతి సంప్రదాయలు పెంపొందించడానికి పోటీలు దోహదపడుతాయన్నారు. అంతే కాకుండా ఇలాంటి కార్యక్రమాల వలన పోటీతత్వం కూడా పెరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. న్యాయ నిర్ణేతలుగా ప్రిన్సిపాల్ శ్రీలత, పాఠశాల డై రెక్టర్ అజితా రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి, సూర్య, మానస ఎక్సలెన్స్ డైరెక్టర్లు బియ్యల హరిచరణ్‌రావు, బోయినిపల్లి శ్రీధర్‌రావు, రజితా రావు, మౌనికరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కముటాల శ్రీనివాస్, రారైస్ మిలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, నాయకులు దువ్వ రాజు, పబ్బ శ్రీనివాస్ పాల్గొన్నారు.


ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకుంటున్న విజేతలు

చాలా ఆనందంగా ఉంది

జోడు దుర్గ భవానీ, ప్రథమ బహుమతి విజేత



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని మొదటి బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. మొదటి బహుమతి లక్ష్యంగా ఎంచుకొని ముగ్గు వేసి బహుమతి అందుకున్నాను. అవకాశం కల్పిస్తే రాష్ట్ర స్థాయిలో సైతం చక్కగా రాణించి జగిత్యాల పేరును నిలబెడుతాను.

తొలి సారి భాగస్వామ్యమయ్యాను..

తుమ్మనపల్లి అనీల, రెండో బహుమతి, భవానీ నగర్, జగిత్యాల



ముగ్గుల పోటీల్లో తొలిసారిగా పాల్గొన్నాను. ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన యాడ్‌ను చూసి వచ్చాను. నా ఆలోచన మేరకు ముగ్గును వేశాను. నేను వేసిన ముగ్గుకు రెండవ బహుమతి రావడం ఆనందం కలిగించింది. అవకాశం కల్పించిన ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

పోటీ తత్వం మరింత పెరిగింది

అనూష, మూడో బహుమతి విజేత, ముత్యంపేట గ్రామం, మల్యాల మండలం



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలో పాల్గొనడంతో పోటీ తత్వం మరింత పెరిగింది. 172 సంఖ్యకు పైగా ఉన్న వారితో పోటీ పడి మూడవ బహుమతి గెలవడం ఎప్పటికీ మరిచిపోలేను. ఆంధ్రజ్యోతి యాజమాన్యం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా అనిపించింది.


కన్సోలేషన్ బహుమతి అందిస్తున్న స్పాన్సర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్


బహుమతి అందుకుంటున్న డిగ్‌సెల్ వారి సెల్సియా ముగ్గు వేసిన మహిళ


ఆంధ్రజ్యోతి లోగో, సంతూర్ లోగో వేసి బహుమతి అందుకుంటున్న మహిళ, విద్యార్థిని


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

నేటి నుంచి మధ్యాహ్న భోజనంలో గుడ్డు నిలిపివేత

కథలాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 6 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు పెట్టవద్దని వంట కార్మికులు తీర్మానం చేసుకున్నట్టు ఏఐటీయుసీ జిల్లా నాయకులు చెన్నవేని దశరథం తెలిపారు. ప్రభుత్వం ఒక్కో కోడిగుడ్డుకు ఐదు రూపాయలు ఇస్తుండగా మార్కెట్‌లో ఏడురూపాయలు ఉందని దీంతో వంటకార్మికులు రెండు రూపాయలు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వమే పాఠశాలలకు కోడి గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాయికల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని శివాజీ గార్డెన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 పదవ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న న్యాయమూర్తి

కోరుట్ల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయంలో జగిత్యాల జిల్లా ఫస్ట్ అడిషినల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి యస్ నారాయణ ఆదివారం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పురోహితులు న్యాయమూర్తిని ఆశీర్వదించి ప్రసాదం, దేవాలయ జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో విక్రం, అర్చకుడు నరసింహాచారి, సిబ్బంది నర్సయ్య పాల్గొన్నారు.

మానవ జీవన వికాసానికి ఆధారం స్త్రీ

- బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మానవ జీవన వికాసానికి ఆధారం స్త్రీ అని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శృంగేరి పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ ప్రవచనాలను చేశారు. పంచభూతాలు పంచ శక్తులకు మూలం స్త్రీ అని, స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి ఆరాదించే సంస్కృతి కేవలం బారతదేశంలోనే ఉందన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని కుటుంబం సక్రమంగ నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని అన్నారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు మంచాల జగన్, రెగుంట రాజరాం, పడిగెల శ్రీనివాస్, మెటూరి రాజేంద్రప్రసాద్, డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దోంతుల సుందరవరదరాజన్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుల సంఘాల అభివృద్ధికి ఎంపీ కృషి

మెట్‌పల్లి రూరల్, జనవరి, 5 (ఆంధ్రజ్యోతి): కుల సంఘాల అభివృద్ధికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ కృషి చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోండ్రికర్ల గ్రామంలోని కురుమ యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరైన రూ. 4 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎంపీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, గంట రాజేశ్వర్‌యాదవ్, ఇల్లెందుల శ్రీనివాస్, మారు జనార్ధన్‌రెడ్డి, బద్దం గంగాధర్, ఎలేటి శ్రీనువాస్‌రెడ్డి, సబ్బని అశోక్, రాకేష్, సుఖేంద ర్‌గౌడ్, కురుమయాదవ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కథలాపూర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూషణరావుపేటలో ఆదివారం లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానికులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 40 మంది యువకులు రక్తదానం చేశారు. మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మెగా గుండె వైద్య శిబిరంలో సుమారు 120 మందిని వైద్యులు పరీక్షించారు. ఈసీజీ, టుడి ఏకో, బీపీ, షుగర్ టెస్టులు చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పిడుగు సంజీవ్‌రెడ్డి, కోశాధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి ఉన్నారు.

దశాబ్ద కాలంగా సాగుతున్న వంతెన నిర్మాణం

నిధులు మంజూరైనా పూర్తికాని పనులు

కోరుట్ల రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంగెం-ఎఖీన్‌పూర్ గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మానం దశాబ్ద కాలంగా కొనసాగుతూనే ఉంది. రెండు గ్రామాలతో పాటు కథలాపూర్ మండ లంలోని పలు గ్రామాలు కోరుట్ల పట్టణానికి రావడానికి దూర భారం తగ్గుతుందని అప్పటి ప్రభుత్వం పనులను ప్రారంభించింది. 2015 సంవత్సరంలో నాబార్డు నిధులు రూ. 2.12 లక్షలు మంజూరు చేశారు. నిర్మాణ పనులను అప్పటి మంత్రులు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ కాంట్రాక్టర్ టెండరు దక్కించుకుని పనులను ప్రారంభించారు. అప్పడి నుంచి పనులు నత్తనడుకనే నడిచాయి. ఈ క్రమంలో 2018 సంవ్సతరం ఇనుముతో పాటు సిమెంట్ దరలు పెరుగడంతో కాంట్రాక్టర్ పనుల విలువలతో కూడిన అంచనాలను అప్పడి అధికార పార్టీ నేతల సహకారంతో పంపంగా తిరికి ప్రభుత్వం మరో రూ. 1.98 కోట్లు మంజూరి చేసింది. అప్పడి నుండి ఇప్పడి వరకు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గత సంవత్సం వచ్చిన వరదలతో వంతెన కింది భాగంలో నిర్మాణం చేసి చెక్ డ్యాంతో ఇరువైపుల కోతలకు గురై వంతనకు చివరలో నిర్మాణం చేసి పిల్లర్ కొంత మెరకు కుంగి ఒక వైపు ఒరిగింది. ఈ క్రమంలో 2023 సంవత్సరం మెదటి మాసంలో మరోమారు సీఎస్ఆర్ నిదుల కింద రూ. 1.45 కోటి నిదులను మంజూరు చేసింది. దీంతో వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5.55 కోట్ల నిదులను కేటయించి నప్పటికి ఇంకా రూ. 2.05 కోట్ల పనుల జరగవలసి ఉంది. వం తెను ఎఖీన్‌పూర్ గ్రామం వైపు గత డిసెంబరులో మోరంతో పనలు చెపట్టిన కాంట్రాక్టర్ పను లను అర్ధతరంగా వదిలి వేయ్యడం తో పనులు అసపూర్ణంగా మిగిలిపోయ్యాయి. ఇప్పడి కైన ప్రభుత్వం వంతెన పనలు పూర్తి చేసి గ్రామాల ప్రజల అవస్థలను తోలగించాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.


అసంపూర్ణంగా ఉన్న వంతెన

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు పీఠాధిపతికి ఆహ్వానం

ధర్మపురి, జనవరి, 5 (ఆంధ్రజ్యోతి) ధర్మపురి దేవాలయంలో ఈ నెల 10న శుక్రవారం నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని ధర్మపురి శ్రీమఠం పీఠాధిపతి సచ్చితానంద సరస్వతి స్వామిని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని తునిలో ఉన్న పీఠాధిపతిని ఆయన కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. వేదపండితులు ప్రవీణ్‌కుమార్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి ప్రసాదాలు అందించారు.

మండల రెడ్డి సంఘం కార్యవర్గం

మల్యాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రాంపూర్‌కు చెందిన బద్దం రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా నేరేళ్ల నర్సింహరెడ్డి, మిర్యాల శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, గడ్డం నర్సింహరెడ్డి, కోశాధికారిగా సంత మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ల భూమరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, సలహాదారులుగా ముత్యాల రాంలింగారెడ్డి, ముదుగంటి రాజిరెడ్డి, ముత్యాల నరసింహరెడ్డిని ఎన్నుకున్నారు.

విషపురుగులతో గురుకులానికి అపఖ్యాతి

విద్యార్థుల మృతికి కారణాలు వెల్లడించిన ఫోరెన్సిక్ నిపుణులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనలలో ఇద్దరు విద్యార్థులు మృతి, నలుగురు అస్వస్థతకు గురికావడంతో అపఖ్యాతిని మూట కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గురుకులంలో జరిగిన వరుస ఘటనలపై అనేక అనుమానాలు తలెత్తడంతో నిజామాబాద్ మెడికల్ కాలేజి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. గురుకు లంలో విద్యార్థులను విషపురుగు, పాము నాకడంతో శరీరంలోని కిడ్నీలు, శ్వాస తీసుకోవడం వంటి సమస్యలతో విద్యార్థులు మృతి చెందినట్లు ఫోరెన్సిక్ ల్యాబ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇమ్రాన్‌అలీ ఇచ్చిన నివేదికలో పేర్కొనట్లు జిల్లా వైద్యాధికారులు ఆదివారం తెలిపారు. గురుకులంలో ఎనిమిదవ తరగతి చదువుకుంటున్న ఆరోపేటకు చెందిన రాజారపు గణాదిత్య(13) 2024 జూలై 26న మృతి చెందాడు. ఆరో తరగతి చదువుకుంటున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఎల మడాల అనిరుద్(11) 2024 ఆగష్టు 9న మృతి చెందారు. మళ్లీ 2024 డిసెంబరు 18న ఎనిమిదవ తరగతి అఖిల్ తిమ్మిర్లతో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. విద్యారుల మరణాలు, అస్వస్థతకు గురికావడం పాఠశాల యాజమాన్యాన్ని ఆందోళన కలిగించాయి. అయితే గణాదిత్య పిట్స్ వచ్చి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారి మృతి చెందాడని, ఎడ్మల అనిరుధ్‌కు ఏదైనా పాము లేదా విషపురుగు నాకడంతో రక్తంలో మార్పులు చెంది కిడ్నీలు దెబ్బతిని మృతి చెందినట్లు ఫోరెన్సిక్ నివేదిక ద్వారా నిపుణులు వెల్లడించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మీద పాఠశాల చుట్టూ అపరిశుభ్రంగా ఉండటం, విషపురుగులు తిరగడం ప్రమాదకరంగా మారింది.

కుంగ్‌ఫూతో ఆత్మస్థయిర్యం పెంపొందుతుంది

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపరి, జనవరి, 5 (ఆంధ్రజ్యోతి) కుంగ్‌ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతో పాటు, ఆత్మరక్షణకు ఉపయోగ పడుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంతో నిర్వహించిన బెల్ట్‌ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 150 మంది విద్యార్థులకు బెల్టులు అందజేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా బాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నామని ఆయన తెలిపారు. చిన్నతనం నుండే కుంగ్‌ఫూలో శిక్షణ పొందడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ అకాడమీ ఫౌండర్ రాజమల్లు, ప్రెసిడెంట్ రాజేందర్, జనరల్ సెక్రేటరీ కస్తూరీ ప్రవీణ్, ఆర్గనైజర్ చ్రద్రయ్య, లింగంపల్లి రమేష్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల వినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలోక్మ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


బెల్ట్‌లు ప్రధానం చేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

సంక్షిప్తంగా..

రాయికల్: రాయికల్ పట్టణంలోని గుడికోట ఆలయ అధ్యక్షుడిగా మచ్చ శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. పట్టణంలోని గుడికోట ఆవరణలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మంతెన మహేందర్ రెడ్డి, కోశాధికారిగా సాంబారు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సంకోజి అశోక్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రాయికల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంజేఏ (మాల జర్నలిస్టు అసోసియేషన్) అధ్యక్షుడిగా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాయికల్: మండలంలోని ఇటిక్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా బోగ రాజు ఎన్నియయ్యాడు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సాయి సతీష్, క్యాషియర్‌గా సామల్ల మహేష్, కార్యదర్శిగా సామల్ల రాజ్ కుమార్, సలహాదారులుగా బైరి గంగాధర్, బింగి మురళి, సామల్ల మధు, స్వర్గం రాజారం, మచ్చ రాజును ఎన్నుకున్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలంలోని తిప్పన్నపేట శివారులోని సూర్య గ్లోబల్ హై స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీల్లో జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ శివారులోగల సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ గునుక శ్రీలత, ఉపాధ్యాయినిలు అభినందించారు.

మెట్‌పల్లిటౌన్: పట్టణంలోని వాసవి గార్డెన్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబసభ్యులతో కలిసి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు డ్రాయింగ్ పోటీలు, మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పతంగులను ఎగురవేశారు. అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, నాయకులు కోట సుమన్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేట గ్రామం నుంచి యువకులు కోరుటలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే త్రిశుల దీక్షకు వెళ్లారు. పవన్‌కుమార్, లింబాద్రి, విజయ్, వెంకటేష్, గౌతమ్, మారుతీ, రాజ్‌కుమార్, రణదీప్, లక్ష్మణ్, వినయ్ ఉన్నారు.

మల్యాల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి ఏటా పదిహేను వేలు ఇస్తామని 12 వేలు ఇస్తామనం రైతులను మోసం చేయడమేనని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యం విమర్శించారు. మల్యాలలో ఆయన మాట్లాడారు. గాజుల మల్లేశం, కొక్కెర మల్లేశం యాదవ్, రంజిత్, రుత్త కిషన్ ఉన్నారు